# చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

నిజామాబాద్
ఆదివారం
02.11.2025

సంపుటి : 16 సంచిక: 35
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## హైదరాబాద్‌కు మెస్సీ..

హైదరాబాద్ ఫుట్‌బాల్ అభిమానులకు శుభవార్త. ఆధునిక ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీని ప్రత్యక్షంగా చూడాలనుకుంటున్నారా? అయితే మరో నెల రోజులు ఆగితే సరిపోతుంది. వచ్చేనెల 13న ఈ అర్జెంటీనా సూపర్ స్టార్ నగరంలో సందడి చేయనున్నాడు. 'గోట్ టూర్'లో భాగంగా భారత పర్యటనకు రానున్న మెస్సీ.. హైదరాబాద్‌కూ వస్తాడని ఈ ఈవెంట్‌ను నిర్వహించనున్న శతద్రు దత్తా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 12-15 మధ్య భారత్‌లో పర్యటించనున్న అతడు.. డిసెంబర్ 13న హైదరాబాద్‌కు రానున్నాడు. సాయంత్రం 5 గంటలకు 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం ఉండనుండగా రాత్రి 7-8:45 గంటల మధ్య గచ్చిబౌలి లేదా రాజీవ్ గాంధీ స్టేడియం (ఇంకా ఖరారు కాలేదు)లో 'గోట్ కప్'లో పాల్గొంటాడని శతద్రు వివరించారు. అర్జెంటీనా జట్టు కేరళ పర్యటన రద్దవడంతో 'గోట్ టూర్'లో హైదరాబాద్‌ను చేర్చినట్టు తెలుస్తున్నది.

# తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరానికి అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ అడవులను ప్రకృతి ప్రేమికులతో పాటు పర్యాటకులకు నచ్చేలా అర్బన్ ఎకో పార్క్ ను తీర్చిదిద్దామన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, కాటేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పర్యాటకులను మరింతగా ఆకట్టుకోవడంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా నర్సాపూర్ అడవులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కులో అధునాతన సౌకర్యాలతో కాటేజీల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అటవీ శాఖ,ప్రైవేటు భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతాన్ని మరింత డెవలప్ చేయబోతున్నట్లు తెలిపారు. నర్సాపూర్‌కు ఎవరు వచ్చినా ...అర్బన్ ఎకో పార్కును సందర్శించి అక్కడి పరిసరాలు, ప్రకృతి అందాలను తనివితీరా ఆస్వాదించేలా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ వాచ్‌టవర్ అందరినీ ఆకట్టుకుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాచ్‌టవర్ ఎక్కి అటవీ ప్రాంతం అంతా చూడటం ఓ గొప్ప అనుభూతిగా ఉంటుదన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న ప్రైవేట్ కాటేజీలను తలదన్నేలా ఇక్కడ అర్బన్ ఎకో పార్కులో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

- నర్సాపూర్‌లో మంత్రి కొండా సురేఖ పర్యటన
- అడవులను ప్రకృతి ప్రేమికులు నచ్చేలా తీర్చిదిద్దాం
- ఎకో పార్క్, కాటేజీలను ఆమె ప్రారంభించారు
- నగరాలన్నీ కాలుష్యం బారిన పడుతున్నాయి
- 4,300 ఎకరాలలో జిల్లా అటవీ విస్తీర్ణం
- 600 ఎకరాలలో నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు

ఇక ప్రస్తుతం నగరాలన్నీ కాలుష్యం బారిన పడుతున్నాయి, ఈ నేపథ్యంలో పచ్చదనం కాపాడేందుకు ఎకో పార్కులను మెరుగుపరచడం, మరింత అభివృద్ధి చేయడం అనివార్యంగా మారిందని మంత్రి వివరించారు. గతంలో మన మానవ జీవన విధానం అడవుల్లోనే ప్రారంభమైందని, ఇప్పుడు పట్టణీకరణ పేరుతో పెరిగిన కాలుష్యం కారణంగా... ప్రజలంతా మళ్ళీ అడవుల వైపు చూస్తున్నారన్నారు. అందుకే తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కు అభివృద్ధి పరిచిందన్నారు.



**చట్టం, స్టేట్ బ్యూరో:**
ప్రస్తుత యాంత్రీకరణ జీవన విధానంలో వారంతంలో ఒక్కసారైన కుటుంబం ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అర్బన్ ఎకో పార్క్ లో అన్నీ సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయితే కొందరు తల్లి దండ్రులు తమ పిల్లలకు అడవులను ఫోన్‌లలో, ఇన్‌స్టాగ్రాం రీల్స్ లో చూపుతున్నారని, దీనంత దారుణం మరొకటి లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ కళ్లముందు సహజ సిద్ధంగా సాక్షాత్కరిస్తే అద్భుతంగా ఉంటుందని వివరించారు. అందుకే అర్బన్ ఎకో పార్కులను అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. పర్యాటక పరంగా నర్సాపూర్ మరింత అభివృద్ధి చెందనుందని, ఇప్పటికే అర్బన్ పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగిందని అధికారులు చెబుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఎకో పార్క్ లో పాత కాటేజీల పనులు పూర్తి చేయడంతో పాటు కొత్తగా మరిన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతంలో 21 కాటేజీలు, ఒకే బ్లాక్‌లో ఉండే విధంగా మరో 12 కాటేజీలు, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సెంటర్, సెమినార్ హాల్, ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్, నెట్ క్రికెట్‌తో పాటు స్విమ్మింగ్ పూల్, పర్యాటకులకు భోజన సదుపాయం కల్పించేందుకు రెస్టారెంట్, దానిని ఆనుకొని కిచెన్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు .అంతేగాక కాటేజీల పరిసరాల్లో అక్కడక్కడ ఖాళీ స్థలంతో పాటు కొంత ఏరియాలో మొక్కలు నాటామన్నారు. 4,300 ఎకరాలలో జిల్లా అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు, ఆఫీసర్స్ గెస్ట్‌హౌజ్, పర్యాటకుల కాటేజీలు, రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజీ తదితర వసతులను మెరుగుపరుస్తున్నట్లు మంత్రి తెలిపారు.



## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

- బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా
- కల్పించిన చైర్మన్ బక్కి వెంకటయ్య

**చట్టం నిజామాబాద్:**
రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (ఎస్సీ, ఎస్టీ) కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ.డీ.ఓ.సీ)లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సహా ఇతర ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.
పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు మరియు కుల సంఘాల నాయకులతో చైర్మన్ బక్కి వెంకటయ్య భేటీ అయ్యారు. అట్రాసిటీ కేసుల పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుల నుండి విజ్ఞాపనలను కూడా ఆయన స్వీకరించారు. ఐ.డీ.ఓ.సీకి చేరుకున్న చైర్మన్‌కు కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

**కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ**
ఐడీఓసీలో సమావేశానికి ముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బాధిత సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ఇంటికి వెళ్లారు. విధి నిర్వహణలో హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, విధి నిర్వహణలో కానిస్టేబుల్ హత్యకు గురి కావడం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి కమిషన్ అండగా నిలుస్తుందని, పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామని ఆయన భరోసా కల్పించారు. చైర్మన్ వెంట ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, అభివృద్ధి శాఖల అధికారులు మరియు కుల సంఘాల నాయకులు ఉన్నారు.

## 'పిడికిలి బిగించి.. ఉద్యమించాలి'

- కరీంనగర్‌లో జనం జాగృతి జనంబాట
- కీలక వ్యాఖ్యలు చేసిన కల్వకుంట్ల కవిత
- నేను ఎవరి బాణం కాదన్నారు
- రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉంది
- బీజేపీ, బీఆర్ఎస్ ప్రజల కోసం తిరగటం లేదు
- బీఆర్ఎస్ చేయాల్సినంత పోరాటం చేయలేదు
- మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు

**చట్టం, స్టేట్ బ్యూరో:**
కరీంనగర్ లో నిర్వహించిన జాగృతి జనంబాట కార్యక్రమంలో కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరి బాణం కాదన్న ఆమె.. తెలంగాణ ప్రజల బాణాన్ని అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉందన్న కవిత.. కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డామని ప్రజలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తమ ప్రాధాన్యత ప్రజల సమస్యలు తీర్చటమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం అన్ని పార్టీలు బిజీగా ఉన్నాయని.. మొంథా తుపానుతో దెబ్బతిన్న రైతులను పట్టించుకోవడం లేదని కవిత మండిపడ్డారు. వరంగల్ నగరమంతా నీటిలో మునిగితే పోరాటం చేయాల్సి పార్టీలు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్ అయ్యారు. 'రెండు విపక్షాలు (బీజేపీ, బీఆర్ఎస్) ప్రజల కోసం తిరగటం లేదు. వాళ్ల తరపున మేము పోరాటం చేస్తాం. జాగృతి రాజకీయ వేదికే. మేము చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడాం. మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చేయాల్సినంత పోరాటం చేయలేదు. రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ.. లేబర్ చట్టాల గురించి మాట్లాడలేదు. రైతు చట్టాలు మారాయి. కానీ కార్మికులకు అన్యాయం చేసే చట్టాల విషయంలో మార్పు రాలేదు' అని కవిత అన్నారు.

**'నావల్లే.. రూ.700 కోట్లు ఇచ్చారు'**
లోకల్ బాడీ ఎన్నికల సమయంలోనే ఏం చేయాలన్నది నిర్ణయం తీసుకుంటామని కల్వకుంట్ల కవిత అన్నారు. 'పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇంకా



రెండు నెలల సమయం కోరుతున్నారు. అంటే వాళ్లు ఈ విషయాన్నిఇంకా సాగదీసే ప్రయత్నంలో ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి మండలిలో లో నేను మాట్లాడితేనే సీఎం రూ.700 కోట్లు ఇచ్చారు. ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని చెప్పి చేయటం లేదు. స్కూల్స్, కాలేజ్ యాజమాన్యాలు ఆందోళన చేస్తే వారికి మద్దతుగా ఉంటాం. స్కూల్స్ బంద్ కాకుండా పోరాటం చేస్తాం. లేదంటే చదువుకునే ఆడపిల్లలే నష్టపోతారు. ఏపీకి 23 మంది సీఎంలు అయితే ఒక్క బీసీ గానీ, మహిళ గానీ ఎందుకు సీఎం కాలేదు?. అన్ని ప్రాంతాలు తిరిగి ప్రజల అభిప్రాయం తీసుకొని కార్యాచరణ తీసుకుంటాం' అని కవిత అన్నారు. 'నన్ను వారి బాణం, వీరి బాణం అని అంటున్నారు. కానీ నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. వీలైనంత తొందరగా సామాజిక తెలంగాణ, బీసీ రిజర్వేషన్లు పూర్తి కావాలని కోరుకుంటున్నా.

## ప్రతి పౌరుడికి న్యాయం చేయడమే లక్ష్యం

**హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్**

**చట్టం, వరంగల్:**
రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రకారం ప్రతి పౌరుడికి న్యాయం అందించడమే లక్ష్యమని తెలంగాణ హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ అన్నారు. ములుగు జిల్లాలో నిర్మించ తలపెట్టిన 10 + 2 కోర్ట్ భవనానికి శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవస్థలోని అన్ని వర్గాల సహకారం, వనరుల లభ్యత న్యాయ వ్యవస్థకు ఉందని తెలిపారు. గట్టమ్మ వద్ద కోర్టు భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి హై కోర్ట్ జస్టిస్ వేణుగోపాల్, జస్టిస్ రాజేశ్వర్ రావు హాజరవగా ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూర్య చంద్రకళ, లాయర్లు స్వాగతం పలికారు. సర్వమత ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పునాదిరాయి వేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యం ఉన్న ములుగు జిల్లాలో కోర్టు ఏర్పాటుతో నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీష్, సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్య లాల్, అడ్వొకేట్స్ వేణుగోపాల చారి, గవర్నమెంట్ ప్లీడర్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి రంగోజు భిక్షపతి, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్లు, పంట నష్టాన్ని అంచనా వేయాలి

- అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది
- రోడ్లు, కల్వర్టులకు మరమ్మతులు చేపట్టాలి
- అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**చట్టం, స్టేషన్ ఘనపూర్:**
యుద్ధ ప్రాతిపదికన రోడ్లు, పంట నష్టాల వివరాలను ఆయా శాఖల అధికారులు పక్కాగా అంచనా వేసి అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తుఫాను కారణంగా ఎక్కువగా నష్టపోయింది రైతులే కాబట్టి.. వారికి అనుకూలంగా పంట నష్టం నమోదు చేయాలని సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాలపై శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై శనివారం జనగామ కలెక్టరెట్‌లో అధికారులతో ఎమ్మెల్యే కడియం, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పూర్తిగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని,



ప్రభుత్వ హామీ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయాలని సూచించారు. కేంద్రాల్లో కొనుగోళ్లు వేగవంతం చేసి కొన్న ధాన్యం మిల్లులకు రవాణా చేయడంతో పాటు మిల్లు యాజమాన్యం త్వరగా బస్తాలను దింపుకునేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. దెబ్బతిన్న పీఆర్, ఆర్ అండ్ బీ రోడ్లు, కొట్టుకుపోయిన కల్వర్టులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వర్ష ప్రభావం వల్ల జిల్లాలో వాటిల్లిన నష్టాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను రూపొందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న, డీఆర్డీఓ పీడీ, వ్యవసాయ, ఉద్యానవన, పీఆర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మార్కెటింగ్, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

నిజామాబాద్
ఆదివారం
02.11.2025

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# పనుల్లో వేగం పెంచండి జిల్లా అధికారులకు ఎమ్మెల్యే ధన్ పాల్ ఆదేశం

- **కలెక్టర్‌తో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో అర్బన్ ఎమ్మెల్యే సమీక్ష**
- **స్ట్రీట్ లైట్ల మరమ్మతులు, పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**



**చట్టం ఇందూరు:** అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శనివారం జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి తో కలిసి జిల్లాలోని ముఖ్య విభాగాలపై విస్తృత సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ, విద్యా శాఖ హెల్త్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కీలక అంశాలను ప్రస్తావిస్తూ అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

**మున్సిపల్ శాఖకు ఆదేశాలు**

నగరంలో పనిచేయని స్ట్రీట్ లైట్లను తక్షణమే మరమ్మతు చేసి కొత్త లైట్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇటీవల విడుదలైన మున్సిపల్ ఫండ్స్‌ను పూర్తిగా, సక్రమంగా వినియోగించాలని సూచించారు. నగర శానిటేషన్ పనుల్లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్ది, పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సమక్షంలో మున్సిపల్ కమీషనర్‌కు స్పష్టం చేశారు.

**విద్యా, ఆరోగ్యం రంగాలపై సమీక్ష**

విద్యాశాఖ ఇందూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు, ముఖ్యంగా ఆడపిల్లల పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల అప్‌గ్రేడేషన్ కోసం అవసరమైన అంచనాలు మరియు ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని DEO కు ఎమ్మెల్యే ఆదేశించారు. DMHO శాఖ నగరంలోని బస్తీ దవాఖానాల పని తీరు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష జరిగింది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన ₹2.25 కోట్లు నిధులతో చేపట్టాల్సిన పనులపై చర్చించి, సంబంధిత అధికారులు టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మదర్ & చైల్డ్ వెల్ఫేర్ హాస్పిటల్‌లో సరిపడా సిబ్బందిని నియమించుకుని త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.

**ఇతర శాఖలకు సూచనలు**

R&B శాఖ TUFIDC నిధులతో జరుగుతున్న పనులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో వాటిని తక్షణమే వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సోనీ ఫంక్షన్ హాల్ దగ్గర బ్రిడ్జి వర్క్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నీటిపారుదల శాఖ జిల్లాలోని కుంటలు, చెరువులు, నీటిమడుగులపై జరిగిన ఆక్రమణలపై పూర్తి నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఆక్రమణలను తొలగించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ అండర్‌గ్రౌండ్ పనులు నత్తనడకన జరుగుతున్నాయని పేర్కొంటూ నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా డివిజన్‌కు మంజూరైన కోటి రూపాయల నిధుల టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## తడిసిన వరి ధాన్యం 20%తేమ శాతాం పరిగణలోనికి తీసుకొని కొనుగోలు చేపట్టాలి



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల పరిధిలోని గ్రామాలలో రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే యుద్ధ ప్రతిపాధికన 17% తేమ శాతాన్ని సడలించి 20% శాతం తేమ శాతాన్ని పరిగణలోనికి తీసుకొని వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేపట్టాలని (ఏఐయుకేఎస్) రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, గుమ్మల గంగాధర్ ఆధ్వర్యంలో ఇన్చార్జి తహసిల్దార్ శ్రావణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా (ఏఐయుకేఎస్) రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న గుమ్మల గంగాధర్ మాట్లాడుతూ మోంథా తుఫాన్ ప్రభావంతో అతలాకుతలముతో రైతులు తడిసి ముద్దైన వరి ధాన్యం చూసి కన్నీటిపాయం అయ్యారు. రైతులు పంట రుణాలు పొందిన పంటలకు రైతు బీమా సౌకర్యం కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. మండలంలోని రైతులకు దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పొందలేక 33% శాతం పంట పొలాలు నష్టపోయిన రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేర్చి 50,000/వేల రూపాయలు చొప్పున నష్టం పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని తాహసిల్దార్ ను కోరారు. రైతుల ప్రతి గింజను వ్యత్యాసం, కోతలు విధించకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలు కొనుగోలు చేపట్టే విధంగా నిర్వాహకులను ఆదేశించాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం పార్వతి రాజేశ్వర్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంత మాస్ లైన్ మండల కార్యదర్శి షేక్ నసీర్, ఓడ్డెన్న , సిద్ధ పోశెట్టి, ఎల్. గంగాధర్, జబ్బర్, తరుణ్, నాగోల్ల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## బీసీ వర్గాల సాధికారతకు నూతన దిశ – ఎల్లారెడ్డిలో జక్కుల సంతోష్ బాధ్యతలు



**చట్టం / ఎల్లారెడ్డి :** బీసీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో కొత్త ఊపిరి నింపే విధంగా ఇటీవల కీలక నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత చేతుల మీదుగా శనివారం ఎల్లారెడ్డి మండల ఇంచార్జిగా జక్కుల సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతల శంకర్ నేత మాట్లాడుతూ బీసీ వర్గాల అభివృద్ధి కోసం గ్రామ స్థాయి నుండి పోరాడే నాయకులు కావాలి. సంతోష్‌లాంటి యువ నాయకులు సంఘాన్ని మరింత బలపరుస్తారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జక్కుల సంతోష్ కుమార్ (వెల్లుట్ల) మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజా సేవకు వేదికగా మార్చుకుంటాను. ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తాను అని తెలిపారు. ఈ నియామకంతో ఎల్లారెడ్డి మండలంలో బీసీ సంక్షేమ కార్యక్రమాలకు కొత్త దిశ లభించనున్నదనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## దామరంచలో ఎంపీడీవో తనిఖీలు

**ఉపాధి హామీ పనుల్లో నాణ్యతపై సూచనలు**



**చట్టం న్యూస్ బీర్కూర్ :** బీర్కూర్ మండల ఎంపీడీవో కే. శ్రీనిధి దామరంచ గ్రామాన్ని గురువారం సందర్శించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఎస్ఎస్-ఉపాధి హామీ పథకం (MGNREGS) రికార్డులను పరిశీలించారు. హాజరు, పనుల వివరాలు, బిల్లుల నమోదును తనిఖీ చేసి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. తరువాత ఉపాధి హామీ కింద లబ్ధిదారులు నిర్మిస్తున్న పశువుల కొట్టం (క్యాటిల్ షెడ్) పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం, లబ్ధిదారుల పరిస్థితి తెలుసుకుని, నిబంధనలు పాటిస్తూ సమయానుకూలంగా పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన శ్రీనిధి, పిల్లలు, బాలింతలతో మాట్లాడారు. అందిస్తున్న పోషకాహార ఆహారం, రికార్డులు, హాజరు వివరాలను పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎంపీడీవో శ్రీనిధి మాట్లాడుతూ, గ్రామ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, సమర్ధవంతంగా సాగాల్సిందే. పథకాల అమలు ప్రజలకు చేరేలా పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుంద తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అక్మల్, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కాశిరాం, కరోబారి దత్తు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రచారంలో కాంగ్రెస్ నేత రవీందర్ రెడ్డి సైన్యం



**చట్టం న్యూస్ బాన్సువాడ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ ప్రాంతంలో శనివారం ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ నేతలు ప్రచార బాట పట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు—ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణ మాఫీ, పేదలకు కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరిస్తూ, నవీన్ యాదవ్ విజయం కోసం ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బాడీ శ్రీనివాస్, మొహమ్మద్ లాయక్, షేక్ అక్బర్, షేక్‌పేట్ కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్తాబాద్ కాంగ్రెస్ నేతల మద్దతు

**నందన్ నగర్‌లో గడప గడప ప్రచారం**



**చట్టం ముస్తాబాద్ :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మరియు కార్యకర్తలు నేడు ఎర్రగడ్డ డివిజన్‌లోని నందన్ నగర్ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఏకతాటిపైకి వచ్చి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా హిత కార్యక్రమాలు మరియు అభివృద్ధి ప్రాధాన్యతలను వివరించారు. నాయకులు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు. అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో స్థానిక సమస్యలు పరిష్కారమవుతాయని, యువతకు కొత్త అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక పార్టీ శ్రేణులు పాల్గొని ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలని గ్రామస్థుల డిమాండ్



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి శివారులోని అచ్చన్నపేట గ్రామ పరిధిలో సర్వే నంబర్ 264లో ఉన్న సుమారు 17 ఎకరాల ప్రభుత్వ భూమి కొంతమంది వ్యక్తులు స్వప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ భూమి ప్రజల సొత్తు కావడంతో, దానిని ప్రభుత్వమే సంరక్షించాలని వారు కోరుతున్నారు. గ్రామస్థుల సమాచారం మేరకు, గతంలో ఉపాధి హామీ పథకంలో నాటిన చెట్లను కూడా తొలగించడం జరిగిందని, ఇది ప్రజా ఆస్తిపై దాడి చేసినట్టేనని వారు పేర్కొన్నారు. తక్షణమే ఈ భూములపై ఉన్న అక్రమ వినియోగాన్ని ఆపి, భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని వారు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ భూములను అభివృద్ధి చేయాలని, పేదలకు మద్దతు ఇచ్చే ప్రభుత్వ కార్యక్రమాలకు ఆ స్థలాన్ని వినియోగించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ఫ్లెక్సీ, ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట పట్టణంలోని ఫ్లెక్సీ మరియు ప్రింటింగ్ యజమానులకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ కు నిబంధనలు పాటిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలో మెయిన్ చౌరస్తాల వద్ద మెయిన్ రోడ్డుకు వచ్చి వచ్చి పోయే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు. ఫ్లెక్సీలు పెద్దగా పెట్టడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు సైడ్ పొంటి వచ్చే వాహనాలు ఏర్పడక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. 10 ఫీట్స్ పై ఫ్లెక్సీలు పెట్టవద్దని సూచించారు, ఫ్లెక్సీలు ప్రభుత్వ స్థలాలలో పెట్టవద్దన్నారు, ఏదైనా ప్రోగ్రాం ఉన్నప్పుడు ఫ్లెక్సీలు పెడితే ప్రోగ్రాం పూర్తికాగానే ఫ్లెక్సీలు తీసివేయాలని సూచించారు. ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా మాత్రమే ఫ్లెక్సీలు పెట్టుకోవాలని లేదంట సిద్దిపేట పట్టణంలో ఉన్న హోల్డింగ్స్ కు ఫ్లెక్సీలు పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. మరియు షాపుల వద్ద కూడా వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకుంటున్న చర్యలకు సహకరించాలని వ్యాపారస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిద్దిపేట పట్టణంలో ఉన్న వివిధ ఫ్లెక్సీ షాపుల యజమానులు, వర్కర్స్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమల మహా పాదయాత్ర జెండా ఊపి పంపిన ఎమ్మెల్యే ధన్ పాల్

- **1500 కి.మీ. దూరం నడిచి స్వామి దర్శనం చేసుకోనున్న భక్తులు**
- **యువతలో ధార్మిక చైతన్యం పెరుగుతుందన్న ఎమ్మెల్యే**



**చట్టం ఇందూరు:** ఇందూరు (నిజామాబాద్) పట్టణం నుండి కేరళలోని పవిత్రమైన శబరిమల అయ్యప్ప ఆలయం వరకు సుమారు 1500 కిలోమీటర్ల మహా పాదయాత్ర శనివారం నాడు ప్రారంభమైంది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ జెండా ఊపి ఈ పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ భక్తి మరియు నియమ నిష్టలు మన భారతీయ సంస్కృతికి ఆధ్యాత్మిక పునాది. నిజామాబాద్ నుండి కేరళ వరకు జరుగుతున్న ఈ మహా పాదయాత్ర కేవలం భౌతిక ప్రయాణం మాత్రమే కాదు అది ఆంతరిక సాధన, ఆత్మీయ మార్గం అని అన్నారు. ఇలాంటి పాదయాత్రలు యువతలో ధార్మిక చైతన్యాన్ని, నియమశీలతను పెంపొందించడం తో పాటు, సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అయ్యప్ప స్వామి భక్తుల పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ మణికంఠుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు.

**పాదయాత్రలో పాల్గొంటున్న భక్తులు**

ఈ మహా పాదయాత్రలో పురంశెట్టి నంద కిషోర్, నూరు రాజేందర్, వేణు, సాయిరెడ్డి, సుధాకర్, దీపక్, గంగా ప్రసాద్ తదితర భక్తులు పాల్గొంటున్నారు. వీరంతా శబరిమల స్వామి దర్శనం కోసం ఈ సుదీర్ఘ దూరాన్ని పాదయాత్రగా పూర్తి చేయనున్నారు.

ప్రారంభ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ప్రజా ప్రతినిధులు, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అయ్యప్ప స్వామి నామస్మరణతో కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## శుభప్రదంగా, ఘనంగా రోహిత్ రావు జన్మదిన వేడుక



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలకేంద్రంలో శనివారం రోజున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 28వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి ఆలయంలో పూజలు నిర్వహించి ఎమ్మెల్యే రోహిత్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి విగ్రహం వద్ద కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఎమ్మెల్యే 350 రూ కోట్లు మంజూరు చేశారని, రామాయంపేట పునరు వైభవాన్ని తీసుకొచ్చే విధంగా కార్యక్రమాలు తీసుకుంటున్నారని ఈ వరకే బటర్ఫ్లై లైట్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ ఆ దిశగా అడుగులు పడుతున్నాయని అభివృద్ధిని చూసి కార్యకర్తలు సామాన్యులు మరొకసారి అడగకుండానే ఆశీర్వదించాలని ఆశిస్తున్నాను యువ నాయకుడు డైనమిక్ లీడర్ యువ శాసనసభ్యులు అయినా రోహిత్ రావును ఆశీర్వదించి ముందుకెళ్లాలని రామాయంపేట ఇదివరకు లాగే పునర్ వైభవాన్ని చాటి చెప్పాలని ఆయన ఇలాంటి జన్మదినాలు ఎన్నో చేసుకోవాలని కోరుకుంటూ దేవునికి మొక్కుకున్నామని ఈ ప్రజానీకం సాక్షిగా నేను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, కౌన్సిలర్ దేమే యాదగిరి, ఎనిశెట్టి అశోక్ గుప్తా, బందారి మహేందర్ రెడ్డి, కోటి యుగేందర్ రావు, పగడాల శివ ప్రసాద్, కుమార సాగర్, బైరం కుమార్, మేడిపల్లి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపాలిటీలో ఆర్.డీ.ఎమ్.ఎ తనిఖీలు




**చట్టం, బోధన్ :** వరంగల్ ఆర్.డీ.ఎమ్.ఎ (మున్సిపల్ పరిపాలనా ప్రాంతీయ డైరెక్టర్) ప్రత్యేకంగా బోధన్ మున్సిపాలిటిని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుండి నేరుగా వివరాలు సేకరించడంతో పాటు, సంబంధిత శాఖల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి కీలకమైన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్.డీ.ఎమ్.ఎ అధికారులు వెల్లడించినట్టు సమాచారం. అధికారుల ఈ సందర్శనతో మున్సిపాలిటీ వ్యవహారాలపై మరింత పారదర్శకత రావాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## హైదరాబాదు నిరసనకు బయలుదేరిన రుద్రంగి నాయకులు



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రుద్రంగి మండల కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు హైదరాబాదులో జరగనున్న నిరసన కార్యక్రమానికి బయలుదేరారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ నిరసన చేపట్టబడుతోంది. మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ — "సిజెఐ గవాయిపై దాడి చేయడం న్యాయ వ్యవస్థపై దాడి చేసినట్లే. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠిన శిక్షలు విధించాలి. సుమోటోగా కేసు నమోదు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి కట్కూరి దాసు, సింగారం గంగాధర్, దయ్యాల పెద్దులు, సిటీపాక నరసయ్య, దయ్యాల రమేష్, కాటుకూరి స్వామి, దయ్యాల ప్రసాద్, గణేష్, లింగాల రోహిత్, సింగారం గంగారం, దయ్యాల విజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడే దిశగా బలమైన సందేశం ఇవ్వాలని నేతలు తెలిపారు.

## మిట్టాపూర్ శివారులో మహిళ దారుణ హత్య: 10 స్పెషల్ టీమ్‌లతో సీపీ దర్యాప్తు

- **తల, మణికట్టు వరకు కుడి చేయి లేకుండా కనిపించిన మృతదేహం**
- **సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్**



**చట్టం నిజామాబాద్:** నవీపేట్ మండలం మిట్టాపూర్ శివారులో గుర్తు తెలియని మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం కలకలం రేపింది. సుమారు 20 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉండే ఆ మహిళ మృతదేహానికి తల మరియు కుడి చేయి మణికట్టు వరకు లేకుండా ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ కేసు దర్యాప్తు వేగవంతం చేయడానికి నేరస్థులను త్వరగా పట్టుకోవడానికి ఆయన హుటాహుటిన 10 స్పెషల్ టీమ్‌లను రంగంలోకి దించారు. సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ బృందాలు క్లూస్ కోసం ఆధారాలు సేకరించాయి. సంఘటన స్థల పరిశీలనలో పోలీస్ కమిషనర్‌తో పాటు నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, నవీపేట ఎస్సై సిహెచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ రావును పరామర్శించిన పాలకవర్గం సభ్యులు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, శనివారం హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లాస్‌లో ఉన్న వారి నివాసానికి సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, సిద్దిపేట మున్సిపల్ పాలకవర్గ మహిళా కౌన్సిలర్లు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారు హరీశ్ రావు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడి సాంత్వన తెలిపారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు వంగ రేణుక తిరుమల్ రెడ్డి, వరాల కవిత సురేష్, బింగి బాల్ లక్ష్మి రాజేశం, దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, అడ్డగట్ల కావేరి అంజి, ఫాతిమా బేగం వజీర్, బందారం శ్రీలత రాజు, తస్లీమ్ బేగం మొయిజ్, గుడాల సంధ్య శ్రీకాంత్, భూపల్లి శ్రీలత శ్రీహరి, గోపాలపురం దీప్తి నాగరాజు, కాటం శోభరాణి రఘురామ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు తన్నీరు సత్యనారాయణ సమాజ సేవా విలువలను స్మరించుకుంటూ, హరీశ్ రావు కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## అందరం కలిసికట్టుగా జాతీయ భావం పెంపొందించాలి



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని, సిద్దిపేట పట్టణంలోని గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ నుండి వీర సావర్కర్ చౌరస్తా వరకు బిఎస్సి నర్సింగ్ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలింటర్లు, అధ్యాపకులు, ర్యాలీ నిర్వహించారు. ఐక్యమత్యంగా అందరం కలిసి జాతీయ భావం పెంపొందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ విజయ్ కుమారి, ప్రొఫెసర్లు లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా బురద తొలగింపు పనులు



**వరంగల్:** నగరంలో బురద తొలగింపు పనులు వేగంగా చేపట్టాలని అధికారులను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. హన్మకొండ పరిధిలోని వాజ్‌పేయి కాలనీ, టీవీ టవర్ కాలనీ, ప్రగతి నగర్, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్ వరద ప్రభావిత ప్రాంతాలలో శనివారం పర్యటించి పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వరద ప్రభావం వల్ల దెబ్బతిన్న ఇళ్లతోపాటు ఏర్పడ్డ నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. యంత్రాలతో పాటు పెద్ద సంఖ్యలో సిబ్బందిని వినియోగించాలని, వరద కారణంగా వచ్చిన చెత్తతో పాటు బురదను వేగంగా తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో సరఫరా అవుతున్న తాగునీటిని పరిశీలించి కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంహెచ్ఓ రాజారెడ్డి, ఈఈ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులివ్వాలి టి.టి.యు. డిమాండ్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** రాష్ట్రంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ టీచర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టి.టి.యు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.డి. ముజిబొద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండ్రె శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో ఒకటి నుంచి పది మంది విద్యార్థుల వరకు ఉన్న ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలకు మొదటి విడత 50 శాతం కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ ను విడుదల చేయకపోవడం శోచనీయమని అన్నారు.నిధులను విడుదల చేసినట్టు ఉత్తర్వులను విడుదల చేసినప్పటికీ పాఠశాలల ఖాతాల్లో మాత్రం నిధులు జమ కాలేదని తెలిపారు. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు వెంటనే స్పందించి స్కూల్ గ్రాంట్ ను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుండ్రెడ్డి పల్లి గుండుపై చిరుత పులి

- భయం గుప్పిట్లో 4 గ్రామాలు
- పొలాలకు వెళ్లాలంటే జంకుతున్న రైతులు
- చిరుతను బంధించాలని కోరుతున్న స్థానికులు ..



**చట్టం, తూప్రాన్;** చిరుత పులి సంచారంతో నాలుగు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం గుండ్రెడ్డి పల్లి గ్రామంలో చిరుత సంచారంతో రైతులు పొలాలకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. 15 రోజులుగా చిరుతపులి గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కనే ఉన్న గుండుపై ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు వచ్చి కూర్చుంటోంది. సమీప గ్రామాలైన దాతర్ పల్లి , మల్కాపూర్, కొనాయి పల్లి గ్రామాల ప్రజలు పనిమీద అక్కడినుండి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే జంకుతున్నారు. ప్రతి రోజు అటుగా వెళ్లిన యువకులు చిరుత గుండుపై కూర్చున్న వీడియోలు, ఫోటోలు, సెల్ఫీలు తీస్తూ సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు శుక్రవారం సాయంత్రం గుండ్రెడ్డి పల్లికి వచ్చి గ్రామస్తులతో మాట్లాడుతూ చిరుతను ఏమి చేయవద్దని చెప్పారని తెలిపారు. గుండ్రెడ్డి పల్లి మరియు పరిసర గ్రామ ప్రజలు మాట్లాడుతూ చిరుతను బోను ద్వారా బంధించి పట్టుకొని ఇక్కడినుండి తీసుకొని వెళ్లాలని కోరుతున్నారు.

## విశ్వకర్మ భీమా అమలు చేయాలి



**చట్టం ఆర్మూర్:** విశ్వకర్మ భీమా అమలు చేయాలి అని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ మహిపాల్ చారి అన్నారు. శనివారం రోజు ఆయన మాట్లాడుతూ, ఇటీవల విశ్వబ్రాహ్మణుల వరుస ఆత్మహత్యలు, కలవర పాటుకు గురిచేస్తున్నాయి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన ముందరాయి సత్యం, మెదక్ జిల్లాకు చెందిన లష్కరి నరేష్ చారి, వీరు మాత్రమే కాదు ఇంకా బయటకు రాని అప్పుల బాధతో ఎన్నో కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకున్నాయి అన్నారు. విశ్వబ్రాహ్మణ చేతి కుల వృత్తులైన కమ్మరి, వడ్రంగి, స్వర్ణకార, కంచరి, శిలాశిల్పం, సంప్రదాయ కులవృత్తులపై ఆధారపడుతున్న వారికి విశ్వకర్మ భీమా పథకాన్ని అమలు చేయాలి అన్నారు. కార్పొరేట్ వ్యవస్థ మల్టీ బ్రాండెడ్ కంపెనీలు, కులవృత్తులు చేతి వృత్తుల జీవనోపాధి కొల్లగొడుతూ విశ్వబ్రాహ్మణులను వారి జీవితాలని అగమ్య గోచరంగా, ఆగమాగం చేసి ఉపాధి లేకుండా చేసి బ్రతుకులను ఆగం చేసినాయి అన్నారు. ప్రస్తుత కాలానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడానికి ఆర్థిక స్తోమత లేక వారితో పోటీ పడలేక కుటుంబాలతో సహా ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు అనేకం అన్నారు. ప్రభుత్వాలు విశ్వకర్మల జాతినీ చిన్నచూపు చూడడం మానుకోవాలన్నారు. చనిపోయిన విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ భీమా కచ్చితంగా అమలు చేయాలి అన్నారు. అలాగే విశ్వకర్మలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. విశ్వకర్మ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా మా విశ్వబ్రాహ్మణులకు చేయూత అందించి ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా ఆర్థిక తోడ్పాటు అందించి విశ్వబ్రాహ్మణులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం అన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణుల అన్ని సంఘాలు ఏకతాటి పైకి వచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మన హక్కులు సాధించే వరకు కలిసి ముందుకు నడిచి మన సంప్రదాయ వృత్తిని కాపాడుకొని అలాగే విశ్వబ్రాహ్మణ కులాలకు చేదోడువాదోడుగా ఉండి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని అలాగే, ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

## ఘనంగా నారాయణ పాఠశాలలో మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: –** షాద్‌నగర్ నారాయణ పాఠశాలలో శనివారం నాడు మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ఘనంగా జరిగింది.మహబూబ్‌నగర్ జోనల్ స్థాయిలో వనపర్తి మరియు షాద్‌నగర్ నారాయణ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జీఎం కె. గోపాల్ రెడ్డి, డీజీఎం డి. వెంకట రమణా రెడ్డి, ఏజీఎం ఆర్. వెంకట్ రెడ్డి ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం విద్యార్థులు అందించిన సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.1వ నుండి 5వ తరగతి విద్యార్థులు తమ తమ ఎంపిక చేసిన అంశాలపై ఆత్మవిశ్వాసంగా ప్రసంగించి ప్రేక్షకులను మెప్పించారు. పోటీ ఉత్కంఠభరితంగా సాగి, విద్యార్థుల ప్రతిభతో వేదిక ఉత్సాహభరితంగా మారింది. విజేతలకు తరగతుల వారీగా మొదటి, రెండవ బహుమతులు అందజేశారు.విద్యార్థుల్లో వాగ్మితా పటిమను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ పోటీ ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌డీ విభాగం డి. అనిల్‌కుమార్, ఈచాంప్స్ ఆర్అండ్‌డీ స్వాతి లక్ష్మి, హైస్కూల్ కోఆర్డినేటర్ నితిన్‌కుమార్ రెడ్డి, ఈచాంప్స్ కోఆర్డినేటర్ రీనా గుప్తా, సాఫ్ట్ స్కిల్ టీం సభ్యులు, ప్రిన్సిపల్స్ మాధవి, బయందర్ గౌడ్, ఏఓ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్స్ సంధ్యారాణి, శార్నికా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య విభాగంలో మరో విప్లవాత్మక అడుగు

- షాద్‌నగర్ మున్సిపాలిటీకి నూతన యాంత్రిక వాహన సేవలు ప్రారంభం
- రూ.55 లక్షలతో జెట్టింగ్, స్వీపింగ్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**చట్టం, షాద్‌నగర్ ప్రతినిధి:** పట్టణ పారిశుద్ధ్య రంగంలో ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యతనిస్తూ షాద్‌నగర్ మున్సిపాలిటీలో మరో ముందడుగు పడింది. పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రూ.55 లక్షల వ్యయంతో నూతన జెట్టింగ్ వాహనం, స్వీపింగ్ వాహనాలను ఎమ్మెల్యే శంకర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుడు రవి శర్మ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ఎటువంటి వెనుకడుగు వేయదు. పట్టణంలో మానవ వనరులపై మాత్రమే ఆధారపడకుండా ఆధునిక పరికరాలతో పారిశుద్ధ్య పనులు చేపట్టడం ద్వారా సమస్యలను వేగంగా పరిష్కరించగలుగుతాం" అన్నారు.డ్రైనేజీ వ్యవస్థలో సమస్యలు తలెత్తినప్పుడు జెట్టింగ్ వాహనం తోడ్పాటునిస్తుందని, పట్టణంలోని ప్రధాన వీధులు, మార్కెట్ ప్రాంతాలను శుభ్రపరచడానికి స్వీపింగ్ వాహనం వినియోగిస్తామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి మాట్లాడుతూ... కొత్త వాహనాల ప్రారంభంతో పారిశుద్ధ్య పనుల్లో సమర్థత పెరుగుతుందని, సిబ్బందిపై భారం తగ్గుతుందని తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ మున్సిపాలిటీ అభివృద్ధి పట్ల చూపిస్తున్న ఆసక్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, న్యాయవాది గోదా మాధవులు, మాజీ కౌన్సిలర్లు రాజేందర్ రెడ్డి, గడ్డమీది రమేష్, లింగారెడ్డిగూడెం అశోక్, నడికూడ యాదగిరి యాదవ్, నిరటి వాసు, దిలీప్, మహబూబ్, ఇతర ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నవంబర్ 15న నిజామాబాద్ జిల్లాలో స్పెషల్ లోక్ అదాలత్



**చట్టం నిజామాబాద్:** ప్రజల విస్తృత ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ నవంబర్ 15వ తేదీన జిల్లాలోని కోర్టు ప్రాంగణాలలో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ జి.వి.ఎన్. భారత లక్ష్మి తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని తన చాంబర్‌లో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మరియు న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు లతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు.

**రాజీ మార్గమే ఉత్తమం**

రాజీ పడదగిన 1,328 క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ కోసం గుర్తించామని, వాటి పరిష్కారం కోసం ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు. విబేధాలు వచ్చినప్పుడు సర్దుకుని రాజీ మార్గంలో వెళ్లడమే ఉత్తమమని ఆమె పేర్కొన్నారు. ఆర్మూర్, బోధన్ కోర్టు ప్రాంగణాలతో పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలోనూ ఈ ప్రత్యేక లోక్ అదాలత్ జరుగుతుందని వివరించారు. శాంతియుత సహజీవనమే ప్రజల జీవన విధానంగా మారాలని సూచించిన జడ్జి భారత లక్ష్మి న్యాయపరమైన వివాదాలు త్వరితగతిన రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవడానికి న్యాయసేవల చట్టం అత్యుత్తమమని తెలియజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్‌కు పోలీసు శాఖ సంపూర్ణ మద్దతునిస్తుందని విజయవంతానికి కృషి చేస్తుందని తెలిపారు. చిన్న చిన్న క్రిమినల్ కేసులు, క్షణికావేశంలో చేసిన రాజీ పడదగిన కేసులను స్పెషల్ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ మానస పుత్రిక ఈ స్పెషల్ లోక్ అదాలత్ అని ఆయన అభివర్ణించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మి తో సమన్వయం చేసుకుంటూ, ప్రత్యేక కార్యాచరణతో లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేస్తున్నామని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

**న్యాయవాదుల సహకారం**

న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ భాస్కర్ రావు మాట్లాడుతూ న్యాయవాదులు, న్యాయమూర్తులు, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ, న్యాయార్థుల అభీష్టం మేరకు న్యాయ వివాదాలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## ఆసుపత్రి పనితీరుపై ప్రత్యేక దృష్టి

- వైద్య విభాగాల పరిశీలనలో లోపాలు సవరించాలని సూచనలు
- అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ పాపారావు షాద్ నగర్ ఆస్పత్రి ఆకస్మిక తనిఖీలు
- రోగుల సేవల్లో నిబద్ధత అవసరం.. అధికారులు సిబ్బందికి సూచనలు
- డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచేందుకు అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.శనివారం జరిగిన ఈ తనిఖీలో అధికారులు ఐసీటీసీ (ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్), క్షయ వ్యాధి ల్యాబ్, జనరల్ ల్యాబ్, పి.పి యూనిట్ విభాగాలను పరిశీలించారు. ఐసీటీసీ విభాగంలో సాధారణ రోగుల పరీక్ష రిజిస్టర్లు, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన పరీక్ష రికార్డులను పరిశీలించి సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.క్షయ వ్యాధి ల్యాబ్‌లో రిజిస్టర్ల పరిశీలనతోపాటు, రోగుల వివరాలు రోజువారీగా నమోదు చేయాలని, ప్రతి వారమూ పర్యవేక్షణ జరగాలని డాక్టర్ విజయలక్ష్మి ఆదేశించారు. జనరల్ ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బంది పనితీరును ప్రశంసించారు.తదుపరి పి.పి యూనిట్ సిబ్బందితో మాట్లాడిన అధికారులు, వారు నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. ఔట్రీచ్ ప్రాంతాల్లో వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాలు జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు, ఐసీటీసీ కౌన్సిలర్ శ్యాంసుందర్, క్షయ వ్యాధి సూపర్వైజర్లు షఫీ, రవికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సలాం ఖాన్, పి.పి యూనిట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ వినీత, రవి కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం సూర్య కుమార్ ముఫ్తి బిజిలి యోజనమోడల్ సోలార్ విలేజ్ పథకంపై కలెక్టర్ సమావేశం



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** పియం సూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన మోడల్ సోలార్ విలేజ్ పథకం భాగంగా మోడల్ సోలార్ గ్రామం ఎంపిక కోసం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పడింది .ఈ పథకం ద్వారా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుందని, మార్గదర్శకాల ప్రకారం, ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండాలన్నారు తాజా జనాభా లెక్కల ప్రకారం. ఈ నిబంధనల మేరకు, కామారెడ్డి జిల్లాలోని ఎంపికకు 18 అర్హతగల గ్రామాలు పోటీకి అర్హత పొందాయి. పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో అత్యధిక సోలార్ వ్యవస్థ శక్తి కలిగిన గ్రామం జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక అవుతుంది. పోటీ కాలం పూర్తయిన తర్వాత సూర్య ఘర్ ముఫ్ బిజిలీ యోజన పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ గ్రామం ఎంపికైనట్లు కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఈ పథకంతో అన్ని రకాల ప్రభుత్వ భవనాలకు ఉచితంఘా సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయబడ్డాయి. మార్గదర్శకాల ప్రకారం, సోలార్ గ్రామ మార్గదర్శకాలకు అనుగుణంగా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారు చేయాలని సౌర శక్తికి సంబంధించిన అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన సంవత్సరంలోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవాలని, కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి ఆయన తెలిపారు.

## కల్వకుంటలో ఉచిత మెగావైద్య శిబిరం



**చట్టం రామాయంపేట :** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లీల గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ రెండవ రోజు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై పేషెంట్లకు ఉచిత మెడిసిన్ ను హమాలీ కార్మికులకు టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అందుకోసమే ప్రతి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. బిపి, షుగర్, లాంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించడం కూడా జరుగుతుందన్నారు. మండలంలో ప్రతి గ్రామానికి చెందినటువంటి ప్రతి ఒక్కరూ ఈ ఉచిత హెల్త్ క్యాంపుకు హాజరై ఉన్నటువంటి సమస్యలకు తగిన మందులను ఇచ్చి తగిన సూచనలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నటువంటి లీలా గ్రూప్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మహమ్మద్ మసూద్ అలీ, కుంచన రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ కొండచిలువ కలకలం

**ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామంలో పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న వెంచర్‌లో కొండ చిలువ కలకలం రేపింది. భారీ కొండచిలువ ప్రత్యక్షమవడంతో దాన్ని చూసినవారు భయంతో వణికిపోయారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద, గ్రామంలోని పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న వెంచర్‌లో గత కొంతకాలంగా సముద్రాల అంజయ్య, గొర్రెలను కాస్తు జీవనం సాగిస్తున్నాడు. రోజు మాధురి గానే శనివారం యధావిధిగా వెంచర్‌లోకి వెళ్లాడు ఒక గదిలో శబ్దం రావడంతో ఉడుము ఉందని ఆ గదిలోకి వెళ్లి చూడగా 8 అడుగుల భారీ కొండచిలువ కనిపించడంతో భయంతో పరుగులు తీశాడు. గ్రామస్తులకు సమాచారం అందించడంతో దాన్ని పట్టుకోవడానికి ఫారెస్ట్ అధికారులకు సమాచారం చేరవేయగా అక్కడికి చేరుకున్న అధికారులు రెండు గంటలపాటు శ్రమించి ఒక సంచిలో బంధించి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వదిలిపెట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

## హైదరాబాద్‌లో దళిత ఆత్మగౌరవ డండోరా మహా పదర్శన సభ విజయవంతం



**చట్టం న్యూస్ జహీరాబాద్:** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తలపెట్టిన దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మహా ప్రదర్శన ర్యాలీకి ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.అనంతరం అబ్రహం మాదిగ ఎంఎస్పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జస్టిస్ గవాయి గారిపై దాడి జరిగి ఇన్నాళ్లైనా ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రింకోర్టు న్యాయమూర్తి ఓ దళితుడైందుననే ఇంతటి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని అన్నారు. నిందుతుడైన రాకేష్ కిషోర చట్టపరమైన చర్యలు తీసుకునే అంత వరకు ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని అన్నారు.అధేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత ఉద్యమం కొనసాగుతుందని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు, పద్మారావు ఎంఎస్పి జిల్లా సహాయ కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైకల్ మాదిగ, నిర్మల్ మాదిగ, టీంకు మాదిగలు మరియు శరణప్ప,సంగమేష్,నాగరాజ్,రవి,లాజర్,రాజశేఖర్,మనోజ్,ప్రశాంత్, పవన్,సునీల్,చంటి,రాజు,ధనరాజ్ , దయానంద్,ప్రశాంత్ కుమార్, నవదీప్,అశ్విన్,ప్రేమ్,కుమార్,నాని,నగేష్, తరుణ్,జీవన్,రాజు,దిలీప్, లాజర్,సునీల్,జనార్దన్,ప్రవీణ్,వరాల్,ప్రసన్న,నవీన్,ఇజ్రాయెల్,రాజు, జాన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## లోకల్ బాడి అదనపు కలెక్టర్ (ఏ సి ఎల్ బి) ఇంచార్జి గా మదన్ మోహన్



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** జిల్లా రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకక్ బాడి బాధ్యతలను శనివారం స్వీకరించినందున జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వంద శాతం పనులు జరగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

## ఓ యువత మత్తు వదలరా...



**చట్టం ఆర్మూర్:** సమాజంలో యువత గంజాయికి బానిసలై చెడు మార్గం పట్టకుండ పోలీసుల కన్నా యువతను సక్రమార్గంలో నడిపించే పూర్తి బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్. శనివారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ చౌరస్తాలో సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు పల్లె నరసింహ, వారి బృందం ఆధ్వర్యంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహిస్తున్న, తెలంగాణ ప్రజానాట్యమండలి బస్సు కళాజాత, అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు హైదరాబాదు నుండి అదిలాబాద్ వరకు నిర్వహిస్తున్న, ప్రజానాట్య మండలి బస్సు కళాజాత, ఆర్మూర్ పట్టణం పెర్కిట్ కు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, గంజాయి మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎంజాయ్ పేరుతో గంజాయి వద్దు అన్న నిదానంతో ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కొందరు రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి యువతను గంజాయి కి బానిసలను చేస్తున్నారని అన్నారు. యువత గంజాయికి బానిసలై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో యువత చెడు మార్గం వీడి మంచి భవిష్యత్తుకు బాట వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పల్లె నరసింహ, మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి బారినపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారా, యువత చెడు మార్గం వీడి సక్రమార్గంలో నడవాలని, ఈ కార్యక్రమం ద్వారా తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జననాట్యమండలి ప్రతినిధులు, బట్టు శ్రీధర్, నారాయణ, లక్ష్మీనారాయణ, ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కుండ రాంప్రసాద్, కొండి రామచంద్ర, నూకల శేఖర్, ఇట్టెం రాంప్రసాద్, మాజీదు ఎంటర్ప్రైజెస్ ఇంతియాజ్, నవీన్, టైలర్ వినోద్, భవాని శ్రావణ్, రాజేశ్వర్ గౌడ్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పుష్పూర్ గ్రామస్తులు బోస్లే నారాయణ్ రావు పటేల్ కు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. భైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ మిల్లులో మాజీ ఎమ్మెల్యే స్వగృహంలోని కాంగ్రెస్ కార్యాలయంలో లోకేశ్వరం మండలంలోని పుష్పూర్ గ్రామస్తులు, ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ కు మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలో ఉన్నకొన్ని సమస్యలను తెలియజేశారు. భోస్లే నారాయణ్ రావు పటేల్ నేరుగా గ్రామస్తులకు సానుకూలంగా స్పందించి, మీ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు సమకూరుస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మాన్, గంగాధర్, రాంబాబు, భోజన్న, మల్లేష్, మరోతి, మాజీ సర్పంచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
ఆదివారం
02.11.2025


# జిల్లా కలెక్టర్ ను కలిసిన టిడబ్ల్యూజేయు ఉర్దూ యూనియన్ నాయకులు..

- **జిల్లా అక్రిడేషన్ కమిటీలో ఉర్దూ యూనియన్ నాయకులకు స్థానం కల్పించాలని మనవి**
- **డిపిఆర్ఓ కు వినతి పత్రం సమర్పణ**
- **అనుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ**



**చట్టం న్యూస్ సంగారెడ్డి:** జహీరాబాద్ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్, మరియు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అనంతరం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉర్దూ విలేకరులకు కూడా మండల స్థాయిలో అక్రిడేషన్ ఇవ్వాలని , అదేవిధంగా జిల్లా స్థాయిలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులను కూడా అక్రిడేషన్ కమిటీలో చేర్చాలి. గతంలో న్యాయస్థానంలో న్యాయపోరాటం చేసి న్యాయస్థానాలను కూడా ఉర్దూ విలేకరులు చేస్తున్న పోరాటం న్యాయదేనన్ని భావించి తెలంగాణ హైకోర్టు కూడా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్లను జిల్లా మరియు రాష్ట్రంలో గుర్తించాలని, తీర్పు ఇవ్వడం జరిగింది. అందుకు ఆ తీర్పుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ ఉర్దూ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పోరాటం చేశారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కూడా అనుకూలంగా స్పందించి సంబంధించిన వారితో మాట్లాడి ఆమె ప్రాసెస్లో ఉంది అని కూడా అతి త్వరలో కమిటీలో చేర్చేలాగా ప్రయత్నిస్తామని కలెక్టర్ అనుకూలంగా స్పందించారు. దీంతో యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆయుబ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కరీం, ఉపాధ్యక్షుడు మహమ్మద్ మహమ్మద్ గౌసుద్దీన్ నిజామీ, జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్, నాయకులు వసీంగౌరీ, మహమ్మద్ అల్లావుద్దీన్ మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



**చట్టం రామాయంపేట :** చిన్న శంకరంపేట్ మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన ముంద్రాతి సత్తయ్య తండ్రి గట్టయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ 23 తారీకు గురువారం రోజున సాయంత్రం ఆరు గంటల సమయంలో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ఉప్పలపులింగం రాజు గారు ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంబడి స్పందించి ఒక క్వింటల్ బియ్యం ను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండారి యాదగిరి, బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండార నాగభూషణం, మాజీ బిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు ముంద్రాతి శంకర్, మాజీ వార్డ్ మెంబర్ ఐరేని సురేష్ గౌడ్, బర్మల రాజు, ముంద్రాతి యాదగిరి, పొన్న వీరస్వామి, సుధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల డిపోలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం



**చట్టం / పరకాల:** ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు ఆర్టీసీలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవం సందర్భంగా శనివారం పరకాల డిపోలో ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ అధ్యక్షతన ఆర్టీసీ కార్మికులకు విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ముఖ్యంగా విజిలెన్స్ సిబ్బంది ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయగా ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ ప్రతిజ్ఞ చేయించారు. 1) మేము నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించి నిజాయితీ మరియు నిబద్ధత కలిగి సంస్కృతిని పెంపొందిస్తాము. 2) మేము ఎటువంటి లంచాలు ఇవ్వము, లేదా స్వీకరించము. 3) మేము పారదర్శకత బాధ్యత మరియు న్యాయ సమానత ఆధారంగా మంచి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటాము. 4) వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు, నియమాలు, మరియు అనుసరణ విధానాలను పాటిస్తాము. 5) మేము మా సిబ్బంది కోసం నైతిక నియమాన్ని స్వీకరిస్తాము. 6) మా ఉద్యోగులకు వారి విధులతో సంబంధమైన చట్టాలు, నియమాలు మొదలైన వాటిపట్ల అవగాహన కల్పిస్తాము. 7) మేము ఫిర్యాదుల పరిష్కారం మరియు విజిల్ బ్లోయర్ విధానాన్ని ఏర్పాటు చేస్తాము, తద్వారా వారి ఫిర్యాదులు మరియు మోసపూరిత చర్యలను నివేదించగలుగుతారు. 8) మేము భాగస్వాములము, మరియు సమాజం యొక్క హక్కులు ప్రయోజనాలను రక్షిస్తాము. 9) నా జీవితంలోని అన్ని రంగాల్లో నీతిని, మరియు చట్ట పరమైన విధానాలను అనుసరిస్తాను. 10) లంచం ఇవ్వను, లంచం స్వీకరించను. 11) అన్ని పనులను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తాను. 12) ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తాను. 13) నా వ్యక్తిగత ప్రవర్తనలో నిజాయితీ మరియు నిబద్ధతతో ఇతరులకు ఆదర్శంగా ఉంటాను. 14) ఏదైనా అవినీతి ఘటన తెలిసినప్పుడు దానిని సంబంధిత అధికార సంస్థకు నివేదిస్తాను. పై విధంగా పరకాల డిపోలో డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ విజిలెన్స్ సిబ్బందికి ఆర్టీసీ సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఐ కృష్ణకుమారి, టిఐ 3 బాబురావు, సెక్యూరిటీ హెడ్ నిస్టేబుల్ ఏ.ఆర్. రెడ్డి మెకానికల్ సూపర్వైజర్లు, కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, డిఎం ఆఫీస్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మారం లోని సమాధుల తోటను శుభ్రం చేయించిన కార్పొరేటర్



**చట్టం/ పరకాల :** వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారంలోని సమాధుల తోటను సమాధుల పండుగ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సుంకరి.మనీషా శివకుమార్ శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని సమాధుల తోటలను శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందికి సూచించారు అదేవిధంగా ఎలక్ట్రికల్ సంబంధించిన పనులు ఏవైనా ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు మరుపట్ల వరప్రసాద్,మాదాసి.బిక్షపతి, కొమ్ముల.రవీంద్ర,సురేష్,మరుపట్ల.పృథ్వీరాజ్,కొమ్ముల.మధు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15 న స్పెషల్ లోక్ అదాలత్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి కోర్టులో ఈ నెల 15 న నిర్వహిస్తున్న స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మెట్ పల్లి డివిజన్ పోలీసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీకి ఆస్కారం ఉన్న పలు క్రిమినల్ కేసుల్ని పోలీస్ స్టేషన్ల వారీగా గుర్తించి, వాటిని లోక్ అదాలత్ లో డిస్పోజ్ చేయడానికి ప్రతి స్టేషన్ హౌజ్ అధికారి కృషి చేయాలని కోరారు. ప్రతి లోక్ అదాలత్ లాగానే ఈసారీ కూడా మెట్ పల్లి కోర్టు పరిధిలో అత్యధిక కేసుల పరిష్కారం కోసం పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో లో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కె. పావని, మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి యన్. అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, డియస్పి రాములు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సీఐ వి. అనిల్ కుమార్, ఎస్సైలు పి. కిరణ్ కుమార్, యం. చిరంజీవి, ఎ. అనిల్, నవీన్, రాజు, శ్రీధర్, న్యాయవాదులు ఒజ్జల శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, గజేల్లి రామ్ దాస్, మన్నె గంగాధర్, ద్యావని సత్యనారాయణ మరియు కోర్టు డ్యూటీ పోలీసులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వదించిన పోచారం



**చట్టం పోతంగల్ :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గంధపు పవన్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు వారు ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్, సీనియర్ నాయకులు ఏజాజ్ ఖాన్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేని వాహనదారులపై కొరడా జులిపిస్తున్న రామగుండం ట్రాఫిక్ సిఐ

- **హెల్మెట్ ధరించండి క్షేమంగా ఇంటికి చేరుకోండి**
- **ఖని చౌరస్తాలో హెల్మెట్ లేని వాహనదారులకు ఫైన్**
- **ఎల్లందు గెస్ట్ హౌస్ రోడ్డు వద్ద స్కూటర్ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు**
- **హెల్మెట్ లేకనే ప్రమాదాలకు ప్రధాన మూలం**
- **రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు**



**చట్టం రామగుండం కమిషనరేట్:** హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులకు గత మూడు రోజుల నుండి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వరరావు ఎస్సై హరి శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఎవరిని కూడా వదలకుండా ఫైన్లు వేయడమే కాకుండా హెల్మెట్ ఇంటి వద్ద ఉన్నది అంటే వారి సెల్ ఫోన్ తీసుకొని హెల్మెట్ ధరించుకొని వచ్చినంక సెల్ ఫోన్ తిరిగి ఇస్తూ నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు. ఇందువల్ల ప్రతి వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని బయటికి వెళ్లాలి అంటూ నిర్ణయానికి వస్తున్నారు. శనివారం మధ్యాహ్నం హెల్మెట్ లేకుండా ఒక కార్మికురాలు ద్విచక్ర వాహనంపై వెళ్తూ స్కిడ్ అయిపోవడంతో తలకు బలమైన గాయమై రోడ్డుపై పడిపోయింది వెంటనే అక్కడివాళ్లు ఆమెను లేపి హాస్పిటల్ పంపించగా త్రుటిలో ప్రమాదం తప్పింది హెల్మెట్ గనుక పెట్టుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదు కదా అంటూ పోలీసులు హెల్మెట్ లేని వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. మూడు రోజుల నుండి ప్రధాన చౌరస్తాలో నాలుగు వైపుల నుండి వచ్చే హెల్మెట్ లేని వాహనదారులను ఆపి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడమే కాకుండా అసలికే హెల్మెట్ లేని వాళ్లకు ఫైన్ కూడా విధించడం జరుగుతుంది. హెల్మెట్ పెట్టుకోవడం మీకు క్షేమం మీ కుటుంబానికి రక్షణ మీరు ఆరోగ్యంగా ఉంటే మీ కుటుంబ సభ్యులందరూ కూడా సంతోషంగా ఉంటారు హెల్మెట్ ఉండి కూడా పెట్టుకోవడానికి సిగ్గుపడాల్సిన అవసరం లేదు అదే దెబ్బ తగిలితే ప్రాణానికి ముప్పు వస్తుంది ఇది గమనించండి అంటూ సీఐ వాహనదారులకు సూచించారు. ప్రధానంగా ప్రధాన చౌరస్తా తో పాటు అంబేడ్కర్ చౌక్ కార్పొరేషన్ కార్యాలయం ముందు రాజీవ్ రహదారి సిగ్నలింగ్ పాయింట్ వద్ద తరచుగా హెల్మెట్లకు తనిఖీని ముమ్మరం చేశారు. అలాగే రాజేష్ టాకీస్ ముందు ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా వద్ద తిలక్ నగర్ చౌరస్తా వద్ద విట్టల్ నగర్ చౌరస్తా వద్ద ఎఫ్సిఐ క్రాస్ రోడ్డు వద్ద రామగుండం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఈ హెల్మెట్ తనిఖీలను ట్రాఫిక్ పోలీసులతో పాటు వన్ టౌన్ రామగుండం పోలీసులు కూడా ముమ్మరం చేశారు.దీనితో హెల్మెట్లు పెట్టుకోకుండా బాబోయ్ బయటికి పోవద్దు అనే భయాన్ని ప్రతి వాహనదారుల్లో కల్పించారు.ఇది వారి క్షేమానికే శుభసూచకంగా మారనుంది దీనిపై పలువురు మేధావులు కూడా రామగుండం ట్రాఫిక్ సిఐ చేస్తున్న ముమ్మర హెల్మెట్ గాలింపు పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేడి బిర్యానీలో బ్రతికిన పురుగు ఎలా ఉంటుంది..?

- **తమ హోటల్ పేరు, ప్రఖ్యాతులు అప్రతిష్ట పాలు చేసేందుకే కుట్ర**
- **మహా న్యూస్ మల్లేష్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**
- **డైమండ్ బావర్చి నిర్వాహకుడు శివ వెల్లడి.**
- **తప్పుడు ప్రచారం చేసిన రిపోర్టర్ మల్లేష్ మరో వ్యక్తి పైన పోలీసులకు ఫిర్యాదు**
- **కావాలనే కుట్రపన్ని తన హోటల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం**
- **మా వద్ద అన్ని ఆధారాలు నిక్షేపంగా ఉన్నాయి**
- **ఒక గిరిజనుడు బాగా బ్రతికితే ఓర్చుకోలేకపోతున్నారు**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:–** షాద్‌నగర్ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన డైమండ్ బావర్చి హోటల్‌పై సోషల్ మీడియాలో ప్రచారమైన "బిర్యానీలో పురుగు" వీడియో సంచలనంగా మారింది. అయితే, ఈ ఘటనపై హోటల్ నిర్వాహకుడు శివ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఫిర్యాదు చేశాడు. తన హోటల్ ప్రతిష్టను దిగజారిచేందుకు కుట్రపన్ని ఇదంతా చేశాడని శివ ఆరోపిస్తున్నాడు. అదేవిధంగా మీడియాకు యాడ్ ఇవ్వనందుకు ఇదంతా తప్పు ప్రచారం చేశాడని డైమండ్ బావర్చి హోటల్ యజమాని శివ మీడియా ముందు వాపోయాడు. శనివారం మీడియా సమావేశం నిర్వహించి తాను పూర్తిగా నిర్దోషినని, ఇది కొందరు కావాలని పన్నిన కుట్ర అని స్పష్టం చేశారు.వేడి వేడి బిర్యానీలో బతికే పురుగు వస్తుందా?" అని ప్రశ్నించారు.

శివ మాట్లాడుతూ ...మా హోటల్‌పై ప్రజల్లో అవిశ్వాసం కలిగించేందుకే కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా ప్రణాళికబద్ధమైన కుట్ర. మేము రోజూ వందలాది కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందిస్తాం. ఒక్కసారి కూడా ఇలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.శుక్రవారం అర్ధరాత్రి సుమారు 10.30 గంటలకు ఒక వినియోగదారుడు బిర్యానీ పార్సల్ తీసుకెళ్లాడు. కానీ ఎటువంటి ఫిర్యాదు లేకుండా వెంటనే సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసి మా ప్రతిష్ఠకు నష్టం కలిగించే ప్రయత్నం చేశారు. మేము ప్రతీ గంటకు ఒక అండ బిర్యానీ విక్రయించే స్థాయిలో ఉన్న హోటల్. ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ లేదు. అన్ని ఫుడ్ సేఫ్టీ నియమాలను కచ్చితంగా పాటిస్తున్నామని చెప్పారు.గతంలో నేను ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్నాను. అదే సమయంలో కొందరు వ్యక్తులు ప్రకటనల కోసం నా వద్దకు వచ్చారు. ఇవ్వకపోవడంతో ఇప్పుడు ప్రతీకార దాడి రూపంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మా వద్ద సీసీ ఫుటేజ్‌లన్నీ సురక్షితంగా ఉన్నాయి. వాటిల్లో నిజం బయటపడుతుంది. దీనిపై పరువు నష్టం దావా అదేవిధంగా తనను సమాజంలో బ్లేమ్ చేయడం కింద స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని స్పష్టం చేశారు. ప్రస్తుతం డైమండ్ బావర్చి హోటల్ నాలుగు బ్రాంచ్‌లతో విజయవంతంగా కొనసాగుతోంది. మా ఎదుగుదల చూసి అసూయ పడిన కొందరు ఈ కుట్రకు పాల్పడ్డారు. ఎవరికైనా సందేహం ఉంటే ఎప్పుడైనా వచ్చి తనిఖీ చేసుకోవచ్చు. మా వంటశాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా హైజీన్ ప్రమాణాలను అమలు చేస్తామన్నారు.ప్రజలు నిజానిజాలు తెలుసుకుని, సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న దుష్ప్రచారాలకు బలవకూడదు. మా హోటల్ ప్రతిష్ఠను కాపాడుకునేందుకు న్యాయపరంగా పోరాడుతామని ధీమా వ్యక్తం చేశారు. మహా టీవీ రిపోర్టర్ మల్లేష్ సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేశాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నాడు.

# నల్లెల వారి వివాహ వేడుకలు పాల్గొన్న చల్లా

**చట్టం / పరకాల :** పరకాల మున్సిపాలిటీ సీతారాం పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నల్లెల ప్రశాంత్ తేజశ్రీ ల వివాహ వేడుకలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



# మ్యాచ్ రైజుడు మిషన్ ల తేమ శాతం వ్యత్యాసముతో నిలిచిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ




**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం నీలా గ్రామంలో వరి ధాన్యం కుప్పలను ఇందిరా క్రాంతి పథం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మ్యాచ్ రైజుడు మిషన్ ద్వారా తెలుసుకునే ప్రక్రియలో 21.4% తేమశాతం గుర్తించారు. అదే వరి ధాన్యం కుప్పకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మ్యాచ్ రైజుడు మిషన్ ద్వారా పరిశీలించగా 34.3% తేమశాతం గుర్తించి ఐకెపి, పిఎసిఎస్ మ్యాచ్ రైజుడు రెండు మిషన్ లకు ఎటువంటి పొంతన లేకుండా వ్యత్యాసం రైతులు గమనించారు. ఐకెపి మండల స్థాయి అధికారులు, పిఏసిఎస్ సిబ్బందికి మ్యాచ్ రైజుడ్ మిషన ల పై అవగాహనలేక అధికారుల పర్యవేక్షణ లోపంతో మ్యాచ్ రైజుడ్ మిషనులు తేమశాతాన్ని తప్పుగా గుర్తిస్తున్నాయని రైతులు మండిపడ్డారు. తేమ శాతాన్ని తప్పుగా చూయిస్తున్న మ్యాచ్ రైజుడు మిషన్ లను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కొనుగోలు చేపట్టకుండా అటు అకాల వర్షానికి తడిసి ముద్దైన వరి ధాన్యాన్ని ఎండబెట్టలేక అవస్థలు పడుతున్న అధికారులు రైతులను ఆదుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా ఐకెపి మండల స్థాయి అధికారులు, పిఏసిఎస్ సిబ్బంది అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు ఐకెపి మండల స్థాయి అధికారులు, పిఏసిఎస్ సిబ్బందిలపై తక్షణమే చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తేమ శాతం విస్మరించి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఐకెపి కార్యాలయం, పిఏసిఎస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతులు హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ముధోల్ నాయకులు



**చట్టం, ముధోల్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో, నిర్మల్ జిల్లా ముదోల్ నియోజకవర్గ సేవాదళ్ బ్లాక్ అధ్యక్షుడు, కదం అత్మారావు పటేల్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అయినటువంటి, నవీన్ యాదవ్ ని గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ బ్లాక్ అధ్యక్షుడు కదం అత్మారావు శనివారం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థితో కలిసి గడపగడపకు వెళ్లి ప్రచారం కొనసాగించారు. సందర్భంగా ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అత్మారావు మాట్లాడుతూ... “ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ప్రజలు మరోసారి కాంగ్రెస్ అభ్యర్థిని విజయం సాధింపజేయాలి” అని పిలుపునిచ్చారు.

# ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో శనివారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా మరో ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. తాడ్వాయి మండలం నందివాడ గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. తాడ్వాయి గ్రామానికి చెందిన అనిల్ తన భార్యతో కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం నందివాడకు వెళ్లారు. వ్యవసాయ పొలంలో పత్తి మందు కొట్టి పని ముగించుకొని తిరిగి తాడ్వాయి వస్తున్న సమయంలో నందివాడ గ్రామానికి చెందిన రవిసాగర్ (30) నడుపుతున్న ద్విచక్ర వాహనం అనిల్ ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి.ఈ ప్రమాద తీవ్రతకు రవిసాగర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ద్విచక్ర వాహనం నడుపుతున్న అనీల్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొనిపోలీసులకు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన అనిల్ ను అతని భార్యను వెంటనే 108 అంబులెన్స్ లో కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు. మృతుడు రవిసాగర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్టు తెలిసింది.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి



**చట్టం రామాయంపేట :** మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి అనేక సేవలు అందించారని బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందన్నారు. గరీబి హటావో అంటూ ఎస్సీ ఎస్టీలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా నుండి ఎంపీగా గెలిచి. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలను(ఇండస్ట్రియల్) సంస్థలను నెలకొల్పడం జరిగిందన్నారు. యువతకు ఉపాధి మార్గం లాంటి అనేక అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి పటాన్చెరువు ప్రాంతాలలో అనేక లిమిటెడ్ కంపెనీలను ప్రోత్సహించి యువతకు ఉపాధి చూపించడంలో అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్. వై వెంకటేశం, బాబు, బాల్రెడ్డి, కొమ్మాట సుధాకర్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి అనేక సేవలు అందించారని బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందన్నారు. గరీబి హటావో అంటూ ఎస్సీ ఎస్టీలకు, పేదలకు భూ పంపిణీ చేసింది అన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా నుండి ఎంపీగా గెలిచి. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లాంటి పెద్ద పెద్ద కంపెనీలను(ఇండస్ట్రియల్) సంస్థలను నెలకొల్పడం జరిగిందన్నారు. యువతకు ఉపాధి మార్గం లాంటి అనేక అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి పటాన్చెరువు ప్రాంతాలలో అనేక లిమిటెడ్ కంపెనీలను ప్రోత్సహించి యువతకు ఉపాధి చూపించడంలో అనేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, వై వెంకటేశం, బాబు, బాల్రెడ్డి, కొమ్మాట సుధాకర్, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కేంద్రం జగిత్యాల సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి. ఆర్. గవాయి పై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ హైదరాబాదు లోని ఇంద్ర పార్క్ నుండి ప్రారంభమై బషీర్బాగ్లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పూలమాల వేసి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దయ్యాల అనుమంతు, మామిడి గంగ నరసయ్య బంగారు ప్రమోద్ బడుగు భూమేష్, ర్యాలీలో పాల్గొన్న వారందరితో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహిస్తున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి జగిత్యాల జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఎంఎస్పి నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బొల్లి అనిల్, జగిత్యాల జిల్లా నాయకులు నక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

## మాతృ సమ్మేళనంలో పాల్గొనే చివరి అవకాశం




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేటలో సప్తశక్తి సంగం ఆధ్వర్యంలో జరగనున్న మాతృ సమ్మేళనం మహిళలకు స్ఫూర్తిదాయక వేదికగా మారనుంది. కుటుంబ వ్యవస్థ మరియు పర్యావరణం పట్ల భారతీయ దృక్పథాన్ని పెంపొందించడం, పిల్లల సమగ్ర వికాసంలో తల్లుల కీలక పాత్రను గుర్తించడం ఈ సమ్మేళన ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో పాటలు, మహిళల స్ఫూర్తిదాయక ప్రదర్శనలు, క్విజ్ సెషన్లు, ప్రసంగాలు, తల్లులను గౌరవించే ప్రత్యేక కార్యక్రమాలు, ప్రతిజ్ఞలు, కరపత్రాల విడుదల వంటి విభిన్న అంశాలు చోటుచేసుకుంటాయి. తల్లితనం యొక్క గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజ నిర్మాణంలో మహిళల భాగస్వామ్యాన్ని వెలుగులోనికి తేవడమే ఈ సమ్మేళన ఉద్దేశం. సప్తశక్తి సంఘం నిర్వాహకులు తెలిపిన ప్రకారం, ఈ కార్యక్రమం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, కుటుంబ బంధాలను బలపరచే వేదికగా నిలుస్తుందని తెలిపారు. మాతృ సమ్మేళనం నవంబర్ 2, 2025 (ఆదివారం) ఉదయం 10 గంటలకు శ్రీ సరస్వతీ శిశు మందిర్, సిద్దిపేటలో జరుగుతుంది. మహిళలు, తల్లులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో లబ్ధిదారులకు భోజనాలు, గుడ్లు పంపిణీ



**చట్టం /హనుమకొండ :** ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన అమరావతి నగర్, గోపాల్ పూర్ లలోని రెండు అంగన్వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి జయంతి శనివారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహార పదార్థాలకు ఎలాంటి నష్టం జరగలేదని, నీటి ముంపు కారణంగా కొన్ని రికార్డులు జవహర్ కాలనీలో దెబ్బతిన్నాయని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులకు అక్షయపాత్ర ద్వారా వేడిగా వండిన భోజనాలతో పాటు గుడ్లను ఇంటింటికి తిరిగి అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉంటూ సేవలు అందించాలని అంగన్వాడీ టీచర్లకు జిల్లా సంక్షేమ అధికారి జయంతి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో చిన్నారులకు బాలామృతం, లబ్ధిదారులకు వేడి భోజనంతోపాటు గుడ్లు అందజేస్తున్నట్లు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు



**చట్టం /హనుమకొండ:** భారీ వరదలతో ముంపునకు గురైన పలు కాలనీలో పేరుకుపోయిన బురద మట్టిని తొలగించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుంది.

## వరద ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న వైద్య శిబిరాలు



**చట్టం /హనుమకొండ:** వరద ముంపు ప్రాంతాల్లో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శనివారం కాజీపేట బోడగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సృజన, సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య సందర్శించారు. భారీ వర్షాల కారణంగా ఇళ్లలో నీరు చేరి ప్రజలకు బయటకు రాలేదని తెలుసుకొని కాలనీ ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వైద్య సేవలను అందించారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, స్థానిక వైద్యాధికారి డాక్టర్ సృజన స్థానికులకు వివరించారు. వైద్యాధికారి, సూపర్వైజర్ల పర్యవేక్షణలో ఒక్కో బృందంలో ఇద్దరు చొప్పున ఏఎన్ఎంలు, ఆశాలతో వైద్య బృందాలను ఏర్పాటు చేసి కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించారు. డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య కాలనీలో పలువురు ఇండ్లకు వెళ్లి బాధితులను స్వయంగా పరీక్షించారు. వైద్య సహాయక బృందాలకు 16 రకాల మందులతో కూడిన కిట్లను అందజేశారు. 125 ఇండ్లను సందర్శించి జ్వరం, దగ్గు జలుబుతో బాధపడుతున్న వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెమో అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు రాజశ్రీ,స్వరూప, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాద్, మధు, అరుణోదయ, సరిత,శారద, పూజ, అనిత,రంజిత్, ఆశాలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పద్మదేవేందర్ రెడ్డి ప్రచార యాత్ర వేగం



**చట్టం రామాయంపేట :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం మాజీ ఉపసభాపతి ఎం. పద్మదేవేందర్ రెడ్డి విస్తృత ప్రచార యాత్రను ప్రారంభించారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్ ప్రాంతంలో ఆమె పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ ఓటు కోరారు. ప్రచారంలో భాగంగా స్థానిక ఐరన్ షాపులో రజక మహిళలతో సమావేశమై, బీఆర్ఎస్ పాలనలో వారికి లభించిన ప్రయోజనాలను గుర్తు చేశారు. "కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి" అని విజ్ఞప్తి చేశారు. రజక మహిళలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో రజకులకు ఐరన్ షాపుల కోసం ఉచిత కరెంట్ అందించారని, ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ సదుపాయాలు రద్దు చేయబడ్డాయని, ఇప్పుడు విద్యుత్ బిల్లులు విధిస్తున్నారని వారు తెలిపారు. పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ స్వభావమైందని ప్రజలు ఇప్పుడు గ్రహిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలితాలు పొందారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆ పథకాలను అడ్డుకుంది, ప్రజలకు కష్టాలు తెచ్చింది" అని పేర్కొన్నారు. ఆమె ఇంకా తెలిపారు. "మహిళలకు నెలకు ₹2500 ఇస్తామని చెప్పి వాగ్దానం నిలబెట్టుకోలేదు. పెన్షన్లు పెంచుతామని చెప్పి వాయిదా వేశారు. పేదల జీవితాలను కష్టాల్లోకి నెట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో మెదక్ జిల్లాకు చెందిన పార్టీ నాయకులు అహ్మద్, లింగా రెడ్డి, జుబేర్ అహ్మద్, కుమార్ యాదవ్, రాజ్ కుమార్, నరేష్, రంజిత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని "కన్నీటి" కష్టాలు

- సోయా టోకెన్ల కోసం తోపుసులాట
- ఇద్దరికీ స్వల్ప గాయాలు చికిత్స కోసం అంబులెన్స్ లో తరలింపు
- స్పందించిన బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్రావు పటేల్



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలో సోయా పంటలు పండించిన రైతులకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించిన శుభ సందర్భంలో, ప్రతి రైతుకు టోకెన్ ద్వారా సోయా కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ చైర్మన్ అధికారులకు ఆదేశించగా, తానుర్ మండలంలోని శనివారం వేకువజామునే, స్థానిక గోదాం వద్ద చేరుకొని పురుష రైతులతో పాటు మహిళలు క్యూలైన్లో నిలబడగా, కొంతమేరకు తుప్పుసలాట జరిగింది, దీనిలో భాగంగా ఇద్దరు రైతులకు స్వల్ప గాయాలు కాగా వారికి చికిత్స నిమిత్తం ప్రత్యేక అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు, ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ కష్టాలను తీర్చిన ఆనందరావు పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బైంసా తెలంగాణ రాష్ట్రంలో సోయ కొనుగోలను ప్రారంభించిన ప్రభుత్వము. అందుకు సోయా టోకెన్లను రైతులకు అందిస్తున్న సందర్భంగా రైతులందరూ ఉదయం 5గంటల నుండి లైన్ లో నిలబడి తోపులాటలో స్పృహ కోల్పోతున్న సందర్భంలో ఈ విషయాన్ని తెలుసుకున్న ఆనందరావు పటేల్ ఏఎంసీ చైర్మన్, బైంసా, తానూరులో ఉన్న రైతుల గోసను చూసి నేరుగా అక్కడ వెళ్లి ఆఫీసర్లతో రైతులతో, మాట్లాడుతూ... రైతులు తీసుకొచ్చిన టువంటి, పాస్ బుక్.ఆధార్ కార్డులను, తీసుకొని నంబర్ వైస్ గా టోకెన్ ఇవ్వాల్సిందిగా. అక్కడ పిఎసిఎస్ చైర్మన్ తో పాటు అధికారం గానికి తెలపడం జరిగింది. ఎంతో అవస్థ పడుతున్న రైతులందరూ అక్కడ వాళ్ళ కాగితలను ఇచ్చి టోకెన్లను తీసుకుంటున్నారు. ఇట్టి విషయాలను ప్రతి ఒక్క రైతు ముధోల్ నియోజకవర్గం లో దృష్టి పెట్టుకొని మీ వ్యవసాయ పంటలకు సంబంధించిన పత్రాలను మీ సమీపంలో ఉన్న పిఎసిఎస్ ఆఫీసర్లకు ఇచ్చి టోకెన్లను ఎలాంటి తోపులాట లేకుండా శాంతియుతంగా తీసుకోవాలని వాళ్ళు తెలపడం జరిగింది. తనూర్ తోపులాటలో ఇద్దరు రైతులు స్పృహ కోల్పోయి అంబులెన్స్ లో బైంసాకు తరలించడం జరిగింది. అందుకుగాను మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ అక్కడ ఉన్న స్థానిక పిఎసిఎస్ చైర్మన్కు కు రైతులు ఆఫీసర్లతో మాట్లాడుతూ... ఈ పద్ధతిని అనుసరించాలని కోరడం జరిగింది. అందుకుగాను రైతులంతా హర్షం వ్యక్తం చేస్తూ వాళ్ళ (ధ్రపత్రాలను ) నేరుగా అధికారులకు, ఇచ్చి టోకెన్లను తీసుకుంటున్నారు. శనివారం, దాదాపు ఒక 1500 మంది రైతులకు తోపులాట నుండి విముక్తి కలిగించి టోకెన్లను ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో కొందరు రైతులు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట గిట్టుబాటు ధర లభించకపోవడంతో ఇప్పటికే దళారులను అమ్మి మోసపోయిన రైతాంగం రాష్ట్ర ప్రభుత్వం సోయా పంటను మేమే తీసుకుంటున్నా నేపథ్యంలో నేరుగా టోకెన్ల కోసం వెళ్లగా తోపుసులాట జరగడం విచారకరమని ఆరంగాలు కష్టపడి పంటలు పండించి కష్టకాలం రైతులకు కన్నీరు మిగులుతుందని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ



**చట్టం /పరకాల:** పట్టణ రహదారులపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ హెచ్చరించారు. పరకాలంలోని పలు ప్రాంతాలను చెత్త రహిత ప్రాంతాలుగా ప్రకటించినప్పటికీ, కొందరు నిర్లక్ష్యంగా చెత్త వేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానాలు, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొంటూ ప్రజలు సహకరించాలని కమిషనర్ సుష్మ తెలియజేశారు.

## ఎస్ఐ తన సిబ్బందితో పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తుండగా దొరికిన గంజాయి



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఉదయం ఎస్సై కే రమేష్ తన సిబ్బందితో గోదావరిఖని టౌన్ నందు పెట్రోలింగ్ విధులు నిర్వర్తిస్తుండగా సంజయ్ గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ గేటు ఎదురుగా తప్పట్లా సందీప్ అలియాస్ బబ్లు అనుమానాస్పద స్థితిలో కనపడగా వెంటనే పోలీసు సిబ్బంది అతనిని పట్టుకొని చెక్ చేయగా అతని వద్ద గంజాయి లభించగా వెంటనే ఎస్ఐ పంచనామ నిర్వహించి తప్పట్ల సందీప్ వద్ద నుండి 135 గ్రాముల గాంజాయి స్వాధీన పరచుకొనినారు. ఎస్సై కే రమేష్ ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆత్మహత్యకు ఎక్కించిన మహిళకు కాపాడిన హోంగార్డ్



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలోని పుణ్య నది గోదావరిలో శనివారం నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ వివాహిత ఇంటి నుండి బయలుదేరి బాసర గోదావరి నదిలో దూకేందుకు ప్రయత్నించింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ హోంగార్డ్ దేవేందర్ పుష్కర ఘాట్ వద్ద అనుమానం రావడంతో ఆమె వివరాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గోదావరి నదిలో ఆత్మహత్యకు పాల్పడేందుకు ప్రయత్నించిన ఆమె వివరాలను చెప్పేందుకు నిరాకరించింది.కుటుంబకుటుంబ సభ్యులకు అప్పగించగా భక్తులతో పాటు, ఆలయ పోలీసు సిబ్బందితో పాటు హోంగార్డును గ్రామస్తులు పలువురు అభినందించారు

## చేతికి అందిన పంటను సకాలంలో రైతులకు అమ్ముకునేలా అధికారులు సహకరించాలి

**ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులకు వెల్లడి**

**చట్టం, లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని శనివారం అబ్దుల్లాపూర్, కనకాపూర్ జోహార్ పూర్, వాస్తాపూర్ , వట్టోలి, ధర్మోర, పంచగుడి, మొల, గడ్ చందా, రాజుర , లోకేశ్వరం గ్రామలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకెపి ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ ధాన్యానికి 2389 రూపాయలు , సాధారణ రకం ధాన్యానికి 2369 రూపాయలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మద్దతు గనిష్ట ధర కంటే తక్కువ రేటుకు ధాన్యం కొన్నా, కొనూగోళ్ళ సమయంలో రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, మధ్యలో దాళరులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. రైతులు శ్రమ దోపిడికి గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యానికి తేమ 17 శాతం వచ్చేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఎమ్మెల్యే రైతులకు తెలిపారు.



## సర్వర్ డౌన్‌తో ఆర్టీవో ఆఫీస్ లో నెమ్మదించిన సేవలు



**చట్టం సిద్దిపేట, ప్రతినిధి :** జిల్లా కేంద్రం సిద్దిపేటలో ని ఆర్టీవో ఆఫీస్ లో సర్వర్ డౌన్ తో వినియోగదారులకు సేవలు నిర్వహించాయి. రోజుల తరబడి తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. వివిధ సేవల కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చినవారు సమయానికి సేవలందకుపోవడంతో విలువైన సమయము.. ప్రయాణ భారము కోల్పోక తప్పడం లేదు. గంటల తరబడి లైన్లో నిల్చండి నీరసించి పోతున్నారు. శనివారం సర్వర్ పనిచేయడం లేదని అధికారులు తెలిపారని పలువురు వినియోగదారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. లైన్లో నిలిచినప్పటికీ పని కాకపోవడంతో నిరాశగా వెనుతిరిగి వెళ్లాల్సి వస్తుందని పలువురు పేర్కొన్నారు. సరైన కుర్చీల సౌకర్యం లేక చెట్ల కింద గద్దెల పైన చెట్ల కింద సేద తీరాల్సి వస్తుందని అన్నారు. వినియోగదారుల వాహనాలకు భద్రత ఏది ఆర్టీవో ఆఫీస్ లో వివిధ సేవల నిమిత్తం కార్లు ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలలో ఆర్టీవో ఆఫీస్ కి వినియోగదారులు వస్తుంటారు. కానీ గేటు బయట తమ వాహనాలు పెడితే వాటికి భద్రత ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాల నిగా కూడా లేదని ఆరోపిస్తున్నారు. నీడ సౌకర్యం లేక వాహనాలు ఎండలో వానలో నిలుపాల్స్ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలి



**చట్టం రామగుండం :** 11వ తేదీ జరిగే ఉపాఎన్నికల్లో సీరియల్ నెంబర్ 02 పై మీ ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణ నగర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో ఉత్సాహం ఊపందుకుంది. నవంబర్ 11న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల కోసం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంది. జూబ్లీహిల్స్ ప్రజలు తెలివైన ఓటర్లు. వారు అభివృద్ధిని, సమానత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి ప్రజల మద్దతు అప్రతిహతంగా లభిస్తుంది. ఆయన యువ నాయకుడు, కష్టపడి పనిచేసే వ్యక్తి, స్థానిక సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం కలిగిన నేత అని అన్నారు. కృష్ణ నగర్ ప్రాంతంలో జరిగిన ఈ ప్రచారంలో పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు, నినాదాలతో ప్రాంతం ఉత్సాహంగా మారింది. స్థానిక ప్రజలు కూడా నవీన్ యాదవ్ కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డ్ స్థాయి ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని పార్టీ విజయం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రపంచ వ్యాప్తంగా ప్రజాధరణ పొందిన ఫుట్బాల్ గేమ్



**చట్టం రామగుండం :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్బాల్ సెలక్షన్స్ గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగాయి. పెద్దపల్లి జిల్లా ఎస్ జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ... ఫుట్బాల్ గేమ్ ప్రపంచంలో ప్రఖ్యాతి చెందిన గేమ్ నీ విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేట సంఘం మహిళ ఉపాధ్యక్షురాలు శోభారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవి, శ్రీనివాస్, సోమ శేఖర్, జావీద్, ఖజబీ, వెంకటేష్, పుష్పలీలా, సంజీవ్, ఫుట్బాల్ క్రీడా కారుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఎమ్మెల్యేకు ప్రశంసల వెల్లువ



**చట్టం, బోధన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన సలహాదారులుగా క్యాబినెట్ హోదాతో నియమితులైన బోధన్ శాసనసభ సభ్యులు, మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ని శనివారం నాడు హైదరాబాద్ లోని వారి నివాసంలో బోధన్ పట్టణ ప్రముఖులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి బోధన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ప్రముకులు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రధాన సలహాదారుగా ఆయన సేవలు అందిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తమ నాయకుడిని ప్రభుత్వ సలహాదారుగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి బసవేశ్వర్ రావు, బిజెపి సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ట్రాస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్, గౌరవ సలహాదారులు యార్లగడ్డ శ్రీనివాస్, చక్రవర్తి, హరికృష్ణ, దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు. సుదర్శన్ రెడ్డి నియామకంతో భోదన్ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

